www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 58 | శుక్రవారం | 20, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




## ఔటర్ లీజు టెండర్లపై సిట్

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్‌పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్‌పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు.

మిగతా 2లో..










## పార్లమెంట్‌లో ప్రాంగణంలో తీవ్ర ఘర్షణ

- పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం
- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- ఇద్దరినీ చికిత్స కోసం అస్పత్రికి తరలింపు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి

న్యూఢిల్లీ,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాల య్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు.

మిగతా 2లో..



## ఎ1గా కేటీఆర్

- కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్
- 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు
- ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా–ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో

మిగతా 2లో..




## బిఆర్ఎస్ అప్పలకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

- తాము చేసిన అప్పల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
- ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..

మిగతా 2లో..




## వైద్య రంగంలో అద్భుతం..

### క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి

- వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా
- ఫ్రీగా పంపిణీ చేయాలని నిర్ణయం!
- జనవరిలో రష్యన్ మార్కెట్‌లో అందుబాటులోకి

గామాలియా,డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): క్యాన్సర్ కేసులు ఇప్పుడు ప్రతిచోటా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే

## ఈ రేస్ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలి



- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలి
- ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే చర్చ జరపండి
- చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా
- ఏసీబీ కేసు నమోదుపై కేటీఆర్ స్పందన
- విచారణ పేరిట ప్రభుత్వం అక్రమ కేసులు
- రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే అక్రమ కేసులు
- ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్,డిసెంబర్ 19(వార్త వేదిక సూర్య): ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలని అన్నారు. సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. 'నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం, ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉంటే ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి. ఫార్ములా ఈ రేస్‌లో కుంభకోణం జరిగిందని అంటున్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మాజీ మంత్రి

మిగతా 2లో..



## ఫెడ్ దెబ్బకు పడిపోయిన రూపాయి

- డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ
- దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

ముంబయి,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి.

మిగతా 2లో..

వార్త వేదిక సూర్య క్లాసిఫైడ్స్




వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రికలో ప్రకటనల కొరకు ఈ నంబర్‌లో 99853 89183 సంప్రదించండి..







మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## మాజీ సిఎస్ సోమేశ్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

- పిలిచిన వెంటనే రాకపోవడంపై చైర్మన్ ఆగ్రహం
- కాళేశ్వరంపై సోమేశ్, స్మితలకు ప్రశ్నల వర్షం
- ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదంటూ దాటవేత

హైదరాబాద్,డిసెంబర్19(వార్త వేదిక సూర్య): మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయ్యింది. పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడంపై కమిషన్ చైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. తరువాత బ్యారేజ్‌లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు సంధించారు.

మిగతా 2లో..



## ప్రభుత్వాసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులపై కాంట్రాక్టర్ వేధింపులు

- విధులను బహిష్కరించి ఎంసీహెచ్ ఎదుట ఆందోళన చేపట్టిన కార్మికులు
- వివరణ ఇవ్వాలంటూ సబ్ కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేసిన సూపరిండెంట్
- రాత్రి సమయంలో మహిళ కార్మికుల ఫోటోలు తీసిన సూపర్వైజర్
- ఎందుకు తొలగిస్తున్నారని ప్రశ్నించినందుకు విధుల్లో నుంచి తొలగించిన కాంట్రాక్టర్
- ఉద్యోగం పోవడంతో మనోవేధనకు గురై బీపీ పెరిగి అదే ఆసుపత్రిలో చికిత్స పోందుతున్న కార్మికురాలు

నల్లగొండ,డిసెంబర్19(వార్తా వేదిక సూర్య): నల్లగొండ జిల్లా జనరల్ అసుపత్రి సంచనాలకు మారుపేరుగా నిలుస్తుంది.గత కొన్ని రోజుల క్రితం అధికారుల వేధింపులు ఎక్కువైనాయని డాక్టర్లు.. సిబ్బంది అందోళన బాటపట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు మేమేమి తక్కువ కాదంటూ ఓ కాంట్రాక్టర్ కూడా పారిశుద్ధ్య

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఎ1గా కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు.

అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.

ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెలకెన్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారం దరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే మున్ముందు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదల య్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది.

ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

## ఫెడ్ దెబ్బకు పడిపోయిన రూపాయి

(మొదటి పేజీ తరువాయి)

దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

## ఈ రేస్ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ రావు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ.. 'మేము ఏదైనా ప్రశ్నిస్తే మమ్మల్ని దబాయించి విచారణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇదే కదా మీరు చేసేది. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు.' అని మండిపడ్డారు. అటు, ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం స్పందించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తోన్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రాజకీయ అమాయకత్వమే తప్ప మరొకటి కాదని కవిత పేర్కొన్నారు.

## ఔటర్ లీజు టెండర్లపై సిట్

(మొదటి పేజీ తరువాయి)

రూల్స్ లేకుండా హడా విడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచా రణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు.

తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్లు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు.

బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

## వైద్య రంగంలో అద్భుతం..

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి తగిన చికిత్స అందిస్తేనే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఇప్పుడు రష్యా క్యాన్సర్ కోసం ప్రత్యేక వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఎంఆర్ఎంఏ ఆధారితంగా రూపొందించిన వ్యాక్సిన్ క్యాన్సర్‌తో పోరాడుతుందని రష్యా చెబుతోంది. విశేషమేమిటంటే ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తామని రష్యా ప్రకటించింది.

రష్యా అభివృద్ధి చేసిన ఎంఆర్ఎంఏ ఆధారిత క్యాన్సర్ వ్యాక్సిన్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. క్యాన్సర్ వ్యాక్సిన్ విడుదలైన వెంటనే రష్యన్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. రష్యాలోని రేడియల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో క్యాన్సర్ కణితుల పెరుగుదలను నియంత్రించిందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులలో కణితులను నియంత్రించడంలో, వాటిని క్యాన్సర్ రహితంగా మార్చడంలో సహాయపడిందని గామాలియా నేషనల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఎపిడెమియాలజీ, మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్స్‌బర్గ్ తెలిపారు. అనేక పరిశోధన సంస్థలు సమష్టి కృషితో క్యాన్సర్ వ్యాక్సిన్‌ను రూపొందించినట్టుగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. క్లినికల్ ట్రయల్స్‌లో కణితి పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు మెటాస్టాసిస్ అంటే వ్యాధికారక ఏజెంట్‌ను నిరోధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ రోగికి క్యాన్సర్‌తో పోరాడే యాంటీబాడీని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది.

ఇది క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలతో పోరాడే ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడం ద్వారా, ఇది కణితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌తో సహా అనేక ప్రాణాంతక, ప్రమాదకరమైన కణితి కణాలకు వ్యతిరేకంగా కూడా ఈ టీకా ప్రభావవంతంగా ఉంటుందని రష్యా అంటోంది. వైద్యరంగంలో క్యాన్సర్ వ్యాక్సిన్ అనేది ఒక ప్రధాన మైలురాయి కానుంది. అనేక దేశాలు క్యాన్సర్‌తో పోరాడటానికి టీకాలు, మందులను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. రష్యా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. రష్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది.ఈ ఏడాది ప్రారంభంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రకటన చేశారు. క్యాన్సర్‌తో పోరాడే వ్యాక్సిన్‌ను రష్యా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో మంచి ఫలితాలను చూపిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేయడంలో దాదాపు విజయం సాధించామని తెలిపారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి రష్యా ప్రకటన చేసింది.

# ప్రభుత్వాసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులపై కాంట్రాక్టర్ వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులను వేధింపులకు గురిచేసిన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

బుధవారం రాత్రి పదిగంటల సమయంలో ఎంసీహెచ్ వార్డుల్లో పనులు చేస్తున్న కార్మికురాలును వేరే భవనానికి సంబందించిన సూపర్వైజర్ వచ్చి ఫోటోలు తీశాడని. రాత్రి సమయంలో ఎందుకు ఫోటోలు తీస్తున్నారని అలా చేయడం తప్పని ఆయనతో వారించారని. దీనికి సూపర్వైజర్ వెంటనే కాంట్రాక్టర్కు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో పదిన్నర తరువాత అసుపత్రికి వచ్చిన ఐదారుగురితో కాంట్రాక్టర్ వెంటనే మహిళ కార్మికులు వేచి ఉండే గదికి వెళ్లాడని. ఆసుపత్రి నాది నాఇష్టం వచ్చిన వారు ఇక్కడ డ్యూటీలు చేస్తారు మీరు ఎవరూ అంటూ వారిపై కేకలు వేశాడని. వెంటనే సబిత అనే మహిళ కార్మికురాలిని నిన్ను విధుల్లోనుంచి తొలగిస్తున్నాను.. రేపటి నుండి మీరు రావద్దు.. 70 మందిని తీసేస్తే నాకు మరో 70 మంది వస్తారు 70 లక్షలు వస్తాయి అంటూ వారిని దుర్భశాలాడని. దీంతో మహిళ కార్మికురాలు ఎంత బ్రతిమలాడిన వినకుండా వెళ్లిపోవాలని హుకుం జారీ చేశాడని. మీదిమీదికి వెళ్లి నెట్టేసే ప్రయత్నం చేశాడని. దీంతో సదరు కార్మికురాలి ఉద్యోగం పోయిందని తీవ్ర మనోవేదనకు గురై బీపీ 200 పెరిగి పడిపోయిందని. వెంటనే అక్కడున్న మిగతా సిబ్బంది అమెను అదే ఆసుపత్రిలో చికిత్స కోసం జాయిన్ చేశారు. దీంతో ఉదయం 7గంటల ప్రాంతంలో డ్యూటీ షిఫ్టింగ్ సమయంలో మిగతా కార్మికులు అందరూ రావడంతో, విషయంబయటకు రావడంతో కాంట్రాక్టర్ వేధింపులకు నిరసనగా పారిశుద్ధ్య కార్మికులు గురువారం ఉదయం తమ విధులను బహిష్కరించి ఆందోళన బాట పట్టారు. అర్ధరాత్రి సమయంలో చాలాసార్లు వచ్చి ఇలా వేధింపులకు గురిచేస్తాడని, ఉదయం నుండే విధులకు రావద్దంటూ ఆదేశాలు ఇస్తారని.. తాగివచ్చి కూడా అనేకమార్లు ఇష్టనుసారంగా మాట్లాడుతారని కార్మికులు ఆరోపించారు. వెంటనే కాంట్రాక్టును రద్దు చేసి తగిన న్యాయం చేయాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉదయం 7 గంటల నుండి పదిన్నర వరకు ఎంసీహెచ్ మెయిన్ గేట్ ఎదుట దర్నా చేశారు. విషయం తెలిసిన అసుపత్రి సూపరింటెండెంట్ డా. అరుణకుమారి కార్మికులను పిలిచి అందోళన విమరించాలని కోరారు. కాంట్రాక్టర్, సూపర్వైజర్లు ప్రతిసారి ఇట్లానే ఇబ్బందులకు గురిచేస్తారని, అసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి ఎంటని సూపరింటెండెంట్ను ప్రశ్నించారు. తమకు న్యాయం జరగాలని కోరడంతో అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చిన విరమించకపోవడంతో సదరు కాంట్రాక్టర్కు నోటీసులు జారీ చేసి వెంటనే సంజాయిషీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించి విధులకు హజరైయారు.

# మాజీ సిఎస్ సోమేశ్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు కొనసాగింది. గురువారం రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పనిచేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు వచ్చారు. ఓపెన్ కోర్టులో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్‌ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి అఫిడవిట్ తీసుకున్న కమిషన్ చైర్మన్.... ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు. అయితే మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. ఇరిగేషన్ సెక్రెటరీగా కొద్ది కాలమే ఉన్నానని.. చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్‌గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టా అని.. నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనా నోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయితే కమిషన్ అడిగేటువంటి ప్రశ్నలకు మాజీ సీఎస్ సూటిగా సమాధానం చెప్పలేదు. దీంతో సూటిగా సమాధానం చెప్పకపోవడంతో మాజీ సీఎస్‌పై కమిషన్ చీఫ్ సీరియస్ అయ్యారు.అడిగే ప్రశ్నలకు సూటిగా మాత్రమే సమాధానాలు చెప్పాలని సోమేశ్ కుమార్‌ను ఘోష్ హెచ్చరించారు. 'కమిషన్ ముందు హాజరయ్యారు... డిబేట్‌కు రాలేదు అడిగిన ప్రశ్నకు స్ట్రెయిట్ ఆన్సర్ ఇవ్వాలి' అంటూ కమిషన్ చురకలంటించింది. సీఎస్‌గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమిషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. అంతకుముందు ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించగా.. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవోల పనిచేసినప్పటికీ తన పాత్ర లిమిటెడ్‌నే అని చెప్పుకొచ్చారు. ఆనాడు నిర్మాణ సమయంలో తప్పిదాలు జరిగితే అందుకు సంబంధించిన సమాచారాన్ని సీఎంకు ఇవ్వడమే తన పని అని తెలిపారు. ఎక్కడైతే ప్రాజెక్టులు, బ్యారేజ్‌ల నిర్మాణం జరిగిందో ఆయా జిల్లాలకు కలెక్టర్లతో కోఆర్డినేట్ చేసుకోవడం, సమాచారం సేకరించడం.. సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు. తన రోల్ చాలా లిమిటెడ్ మాత్ర అనే సమాధానాన్ని కమిషన్‌కు స్మిత సబర్వాల్ చెప్పారు. రెండురోజుల పాటు కమిషన్ విచారణ పూర్తి అయ్యింది. శుక్రవారం మరికొంత మంది అధికారులను విచారించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులకు కమిషన్ నోటీసులు ఇచ్చి.. విచారణకు పిలిచే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### భూ భారతి చట్టం ప్రకటనపై
# బీఆర్ఎస్ నోటీసులు

హైదరాబాద్,డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొత్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు.

ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పార్లమెంట్‌లో ప్రాంగణంలో తీవ్ర ఘర్షణ

(మొదటి పేజీ తరువాయి)

'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళుతుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేడ్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు.

భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.



# వజ్రోత్సవాలకు ముస్తాబవుతోన్న ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** వజ్రోత్సవ ఉత్సవాల కోసం రాజేంద్రనగర్ సర్కిల్లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. విశ్వవిద్యాలయం ఆడిటోరియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్లలో డిసెంబర్ 20, 21 తేదీల్లో ఈ వజ్రోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలియజేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉత్సవాల ప్రారంభ సమావేశం ఉంటుందన్నారు.

ఈ వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుందన్నారు. ముఖ్యఅతిథిగా పరిశ్రమలు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నా రెడ్డి, నీతి ఆయోగ్ సభ్యులు, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్త ప్రొఫెసర్ రమేష్ చంద్ ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారని వివరించారు. వీరితోపాటు కోదండ రెడ్డి, మాజీ వ్యవసాయశాఖ మంత్రులు, మాజీ ఉప కులపతులు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, వివిధ అధికారులతో పాటు ఈ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొననున్నారన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభం చేయనున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 4000 మంది రైతులతో కిసాన్ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్




రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు.

ఆయనతో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నా రెడ్డి హాజరవుతారు. అలాగే దీనిలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ రైతు, సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎం.పి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొంటారన్నారు. రెండవ రోజు శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరగనుందన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి అధ్యక్షతన జరుగునుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పూర్వ విద్యార్థి మర్రి శశిధర్ రెడ్డి, పూర్వ ఉపకులపతి డాక్టర్ సురవరం రఘువర్ధన్ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి, మాజీ ఆర్థిక కార్యదర్శి వి. నాగిరెడ్డి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. వీరితోపాటు ఆసియాభివృద్ధి బ్యాంక్ లో కీలక అధికారి అయిన వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి డాక్టర్ అంచె శ్రీనివాసన్, అమెరికాలోని క్యాన్సర్ స్టేట్ యూనివర్సిటీ ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వరప్రసాద్ ఈ సమావేశంలో వజ్రోత్సవ ప్రసంగం చేయనున్నారన్నారు.

సాయంత్రం జరగనున్న ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐసీఏఆర్ డీడీజీ డాక్టర్ ఆర్సీ అగర్వాల్, నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డిలు పాల్గొని ఉత్తమ రైతులకు, విద్యారంగంలో రాణించిన విద్యార్థులకు అవార్డులను బహుకరిస్తారన్నారు.




# అమిత్ షా ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**ఎల్ బి నగర్, 19 డిసెంబర్, (వార్త వేదిక సూర్య):** కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి మీద చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఉదయం ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ లోని డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అమిత్ షా వ్యాఖ్యలను ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి,ఎల్ బి నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, GHMC ఫ్లోర్ లీడర్ లింగోజి గూడ కార్పొరేటర్ శ్రీ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొని డా. బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం, పూలమాల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగాన్ని అగౌరవపరిచింది. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే బీజేపీ నాయకులకు ఎంత ఏవగింపు ఉందో రాజ్య సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు "అంబేద్కర్ ఫ్యాషన్ అయిందు, అంబేద్కర్ కు బదులు దేవున్ని స్మరిస్తే స్వర్గానికి వెళ్తారు" వింటే అర్థమవుతుంది. హోం మంత్రి మాటల్లో అంబేద్కర్ నామవాచికంపై వ్యంగం కనిపిస్తుంది.కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే.. అంబేద్కర్ పై గౌరవం లేదంటే దేశంలో ఉన్న ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీలపై కూడా బీజేపీ కి గౌరవం లేనట్టే.దళితులకు రాజ్యాంగం రక్షణ కవచం. అలాంటి రక్షణ కవచాన్ని తొలగించే కుట్ర జరుగుతుందని ఎన్నికల ముందే మేము స్పష్టంగా చెప్పాం.

లోక్ సభలో 400 సీట్లు వస్తే వీళ్ళు ఈపాటికే రాజ్యాంగాన్ని



మార్చేవారు.అంబేద్కర్ ను ద్వేషించడం వరకు వెళ్ళడం భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక వాద భావజాలం మీద గొడ్డలి వేటు.కాంగ్రెస్ పార్టీ మరియు యావత్ భారత దేశం ప్రజనీకం దీనిని తీవ్రంగా ఖండిస్తుంది..

మరోసారి ఇలాంటి చర్య జరగకుండా ఉండాలంటే వెంటనే హోం మంత్రి రాజీనామ చెయ్యాలి అని డిమాండ్ చేస్తున్నాం.

రాజ్యాంగాన్ని నిర్మించడంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది. అణిచివేతను దృష్టిలో పెట్టుకొనే రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొద్దుపరిచారు.రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే దేశంలో అంటరానితనం రూపుమాపింది.

దేశంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యతను కూడా బీజేపీ కాలరాసే ప్రయత్నం చేస్తోంది.

5 ఏళ్ళు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ మనుగడ లేకుండా చేసే ప్రయత్నం బీజేపీ చేస్తుంది.

రానున్న రోజుల్లో ఇండియా కూటమిలోని అన్ని పార్టీలను సమన్వయం చేస్తూ మోడీ ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసగిస్తుందో దేశ ప్రజల కు తెలియజేస్తాం.ఈ కార్యక్రమంలో AMC డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, బుడ్డ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లారపు షాలిని, బబ్బురి ఆనంద్ గౌడ్, తులసి శ్రీనివాస్, కల్లెం సుజాత రెడ్డి, అరుణ, మక్సూద్, గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, ఇరిగి రమేష్, మథిన్ షరీఫ్, జోగి రాములు, షరీఫ్, రాజశేఖర్, అరుణ్, శరత్ రెడ్డి, జేబీ గౌడ్, మోహన్ రెడ్డి, రోహిత్, ప్రవీణ్ రెడ్డి, పలె అజయ్, బబ్బు, స్వామి, రబ్బానీ, విష్ణు, శ్రీనాథ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణికొండలో నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి కాలనీలోని అపార్ట్మెంట్లో రెసిడెన్షియల్ గా అనుమతులు తీసుకొని కమర్షియల్ షట్టర్లను హైడ్రా అధికారులు కూల్చివేశారు. దీంతో స్థానికంగా ఉన్న వ్యాపారస్తులకు హైడ్రా అధికారులకు నడుమ తీవ్ర వివాదం నెలకొంది. కూల్చివేతలను ఆపాలంటూ స్థానికులు అడ్డుకున్నారు.

దీంతో హైడ్రా అధికారులు వారితో వాగ్వాదానికి దిగారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టారంటూ హైడ్రా అధికారులు స్థానికులతో వాదించారు.

మణికొండ మున్సిపాలిటీకి లక్షల రూపాయల కమర్షియల్ టాక్స్ లు కడుతున్నామని, కూల్చివేతలు ఎలా చేపడుతారంటూ



వ్యాపారస్తులు హైడ్రా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బడా నాయకుడి ఒత్తిడి వల్లే ఈ కూల్చివేతలు చేపట్టారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే నోటీసులు కూడా



ఇవ్వకుండా కూల్చివేశారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు తీవ్ర అభ్యంతర కరంగా ఉందని వారు మండిపడ్డారు.

# నేడు హైదరాబాద్‌లో బుక్ ఫెయిర్‌ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**ఎన్టీఆర్ స్టేడియం (వార్త వేదిక సూర్య) :న్యూస్ ప్రతినిధి**
నేటి నుంచి హైదరాబాద్ బుక్ ఫెయిర్ హెచ్‌బీఎఫ్ ప్రారంభం కానుంది. ఎన్‌టీఆర్ స్టేడియంలో నేటి నుంచి జనవరి 29వ తేదీ వరకు హెచ్‌బీఎఫ్ కొనసాగనుంది. 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సీఎం రేవంత్ రెడ్డి, ఈరోజు ప్రారంభిస్తా రని,హెచ్‌బీఎఫ్ అధ్యక్షుడు డా.యాకూబ్ షేక్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ.. సుమారు 350 స్టాళ్లను ఏర్పాటు చేస్తు న్నామని, అన్నారు, వీటిలో దేశవ్యాప్తంగా ఉన్న 210 మందికి పైగా ప్రచురణకర్తలు, డిస్ట్రిబ్యూటర్ల పుస్తకాలను ప్రదర్శించను న్నామని చెప్పారు. బుధవారం ఎన్‌టీఆర్ స్టేడియం ప్రాంగణంలో హెచ్‌బీఎఫ్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో అధ్యక్షుడు డా.యాకూబ్ షేక్, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, కోశాధికారి పి.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా మరియు సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బుక్ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈవెంట్ 11 రోజుల పాటు కొనసాగు తుంది. సందర్శకులు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఫెయిర్‌ను చూడవచ్చు. ఈ ఏడాది తొలిసారిగా రెండు స్టేజీలను ఏర్పాటు చేయనున్నారు. బుక్ ఫెయిర్ ప్రాంగణానికి మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు, సభా కార్యక్రమాల వేదికకు రచయిత్రి మరియు ప్రసిద్ధ విమర్శకురాలు బోయి విజయ భారతి, పుస్తకాల ఆవిష్కరణ వేదికకు తోపుడుబండి సాదిక్‌గా నామకరణం చేశారు.

బుక్ ఫెయిర్ సందర్భంగా తెలంగాణ రుచులతో ఫుడ్ స్టాళ్లు ఉంటాయి. పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమా లు, సాంస్కృతిక ప్రదర్శనలు సహా వైద్య శిబిరాలు కూడా ఉంటాయి.

పుస్తకాలపై కనీసం పది శాతం తగ్గింపును అందిస్తు న్నామని హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ తెలిపారు. మరిన్ని ఆఫర్ లు కూడా అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు.






## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పరిశీలించిన జోనల్ కమిషనర్ వెంకన్న

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న పరిశీలించారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన ఇందిరమ్మ సర్వేలో జోనల్ కమిషనర్ వెంకన్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న సిబ్బందితో అధికారులు మాట్లాడారు. సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ మేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## బీజేఎంసీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కమిషనర్ శరత్చంద్ర

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర కోరారు. ఈ మేరకు గురువారం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్లో దర్గా ఖలీజ్ ఖాన్, 19వ డివిజన్లో అభ్యుదయ నగర్, 21 డివిజన్లో కాళీ మందిర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంలో కమిషనర్ శరత్చంద్ర పాల్గొని పర్యవేక్షించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల




కోసం సహకరించాలని, ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం సరైన విధంగా నమోదు చేయాలని అన్నారు. నమోదు చేసే క్రమంలో తలెత్తే ఇబ్బందులను ఉన్నతాధికారులకు తెలియజేయాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు మహిపాల్ రెడ్డి, పూర్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలి

**- కమిషనర్ శరత్చంద్ర**

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్నామని కార్పొరేషన్ కమిషనర్



శరత్చంద్ర వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ కేకే ఫేస్-2, రెండో డివిజన్ గంధంగూడ, మూడవ డివిజన్ మాధవి నగర్ కాలనీలలో నిర్వహించిన చెత్త సేకరణలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు చెత్త సేకరణకు సహకరించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్యానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామాంజులు, మల్లేష్, నరేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్సిటీలో సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం జరగబోయే డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు గవర్నర్, ముఖ్యమంత్రి విచ్చేస్తున్న సభా ప్రాంగణాన్ని విసి జానయ్య తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పరిశీలించారు.






## సుద్దాల గ్రామంలో ఆశ వర్కర్స్ క్షయ వ్యాధిపై

# ప్రజలకు డ్రోన్ ద్వారా అవగాహన

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** గురువారం సుద్దాల గ్రామం నుండి ఆశ వర్కర్స్ డ్రోన్ ద్వారా క్షయవ్యాది సర్వీస్‌ను సుద్దాల నుండి ఆలేరు వరకు డ్రోన్ ద్వారా ప్రారంభించారు. గుండాల మండలం సుద్దాల గ్రామంలో ఆశ వర్కర్స్ పీహెచ్సీ వైద్యురాలు ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గురువారం పురస్కరించుకుని 'ఆయు ర్వేద ఇన్నోవేషన్స్ ఫర్ గ్లోబల్ హెల్త్' అనే థీమ్ తో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు డ్రోన్ సేవలను వర్చువల్ గా లాంచ్ చేశారు. అనంతరం ఎయిమ్స్ అధికారులు డ్రోన్ సేవలను ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామం నుండి ఆలేరు 22 కిలో కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆలేరు హాస్పిటల్?కు డ్రోన్?ను పంపించారు.పీహెచ్?సీకి పంపించగా అక్కడి సిబ్బంది వాటిని అందుకున్నారు.



ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ మాట్లాడుతూ.రోగులకు వేగంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా డ్రోన్ల ఉపయోగంపై ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు తెలిపారు.గుండాల మండలం పి ఎచ్ సి సుద్దాల సబ్ సెంటర్లో డ్రోన్ ద్వారా క్షయవాదికి సంబంధించిన శాంపిల్స్ భువనగిరి ఎయిమ్స్ నుండి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో గుండాల పీహెచ్,సి ఎచ్ ఓ వెంకటేష్ ఎచ్ ఓ కరుణ, సుద్దాల ఎం ఎల్ ఎచ్ పి యమునా ఎన్ ఎం రజియా మరియు ఆశ వర్కర్స్ కాసం శోభారాణి, రమ, సరిత, నజ్మా, మరియు సుద్దాల నుండి డ్రోన్ పైలెట్ నుండి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు అదేవిధంగా గ్రామ ప్రజలు కొత్తపెల్లి కృష్ణ, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు జిల్లా మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కార్మికశాఖ మంత్రిని నియమించాలి

### ఆర్ కోటం రాజు సిడబ్ల్యూఎఫ్ఐ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం నేటికీ కార్మిక శాఖకు మంత్రిని నియమించాలని కంస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (CWFI- CITU) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం రోజున స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కూరెళ్ల నర్సింహ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కోటం రాజు గారు మాట్లాడుతూ తెలంగాణ లో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేటికీ కార్మిక శాఖకు మంత్రిని ప్రభుత్వం కేటాయించకుండా కార్మికుల




సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు.రాష్ట్రంలో భావన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కూడా నేటికి ప్రభుత్వం నియమించలేదని విమర్శించారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రతి ఒక్కరికి బైకులు అందిస్తామని మేడే సాక్షిగా గత ప్రభుత్వం ప్రకటించదని నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు.కార్మికుల ఆరోగ్య పరీక్షల పేరుతో రాష్ట్రంలో 273 కోట్ల సంక్షేమం నిధి దుర్వినియోగం జరిగిందని విమర్శించారు.కార్మికుల ప్రమాద భీమా ను ఆరు లక్షల నుండి 10 పది లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల నర్సింహ, తూటి వెంకటేష్ , సహాయ కార్యదర్శి కళకుంట్ల శివకుమార్, జిల్లా కోశాధికారి గాదె కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వంగాల మారయ్య , జంపాల మహేష్ , జిల్లా నాయకులు గడ్డమీది నర్సింహ SK శ్రీను,గుణమోని కృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అవమానపరిచిన అమిత్ షా

# పార్లమెంటులో క్షమాపణ చెప్పాలి : భూక్య సంతోష్ నాయక్

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ నిరసన కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ నిన్న భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అమిత్ షా పార్లమెంట్లో అవమానించడం జరిగింది.

కుల అహంకారాలతో మతోన్మాదంతో విర్రవీగుతున్న అమిత్ షా కోట్లాదిమంది ప్రజలు ఆరోగ్య దైవంగా భావించే అన్నగారిన వర్గాల ప్రజల ఆశాజ్యోతి అట్టడుగు వర్గాల ప్రజలను చైతన్యపరిచి వారి జీవితాలు వెలుగులు నింపినటువంటి మహనీయుడు డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలను రాజకీయ చైతన్యం చేసి భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించినటువంటి మహోన్నతమైన వ్యక్తి గురించి ఇలా మాట్లాడడం అమిత్ షా ఇది తగదు, ఎక్కడైతే నువ్వు బాబా సభ అంబేద్కర్‌ని అవమానించావు అదే నిండు సభలో కొట్లాది ప్రజల సమక్షంలో పార్లమెంట్లో క్షమాపణ చెప్పాలి లేనియెడల రాబోయే రోజుల్లో బిజెపికి పార్టీకి తగిన బుద్ధి చెప్తాం అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ప్రజాపతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటం దగ్ధం

### - అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** అంబేద్కర్ని అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని అంబేద్కర్ని అవమానిస్తే చెప్పు దెబ్బలు తప్పవని అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు అన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో భువన గిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శించి నిరసన తెలిపి అమిత్ షా చిత్రపటాన్ని దగ్ధం చేశారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద శక్తులు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన బహుజన మైనార్టీ వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించడం పరిపాటిగా పెట్టుకున్నారని దేశభక్తుల ముసుగులో ఉన్న దేశద్రోహులు దేశాన్ని పరిపాలిస్తున్నారని దేశాన్ని కులాలు, మతాలుగా ప్రాంతాలుగా విభజించి పాలిస్తున్నారని విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దేశం నలిగిపోతుందని ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని ఏకంగా కేంద్ర హోంశాఖ పదవిలో ఉన్న అమిత్ షా నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచు కోవాల్సింది పోయి వారిని అవమానించే విధంగా మాట్లాడడం నిజంగా



సిగ్గుచేటని ఇంతకన్నా దుర్మార్గం మరొకటి లేదని వెంటనే నరేంద్ర మోడీ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని అమిత్ షా వెంటనే ముక్కు నేలకు రాసి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు చుక్క స్వామి, మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి. మజర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్, నాయకులు గ్యాస్ చిన్న, కాకునూరి మహేందర్, బట్టు సందీప్ ,ఎండి అబేద్ అలీ , ఎండి అక్తర్ ,ఎజాజ్ కెకెఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, బెండ ఆంజనేయులు, ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గోహత్య నిషేధించి సుప్రీంకోర్టు ఆదేశాలను అమలుపరచాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** బైపాస్ రోడ్డు వద్ద గోవధకు వెళ్తున్న మూడు వాహనాలను బజ




రంగ్దళ్ కార్యకర్తలు ఆపి పోలీసులకు అప్పగించి వాటిని జియాగూడ గోశాలకు తరలించారు. గోవులను కబేలాకు తరలిస్తున్న వాహనాలు తరచుగా జిల్లా నుండి వెళ్తున్నాయి. వాటిని చెక్ పోస్ట్ ల ద్వారా నియంత్రించి గోవులను కాపాడాలని బజరంగ్దళ్ కమిటీ డిమాండ్ చేసింది. బజరంగ్దళ్ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. గోహత్యాలను నిషేధించి సుప్రీంకోర్టు ఆదేశాలను అమలుపరచాలని బజరంగ్దళ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండాలి వారి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని నిఘ వ్యవస్థను పటిష్టం చేయాలని డిసిపి రాజేష్‌కి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్పీ ప్రచార ప్రముఖ బింగి భరత్ కుమార్, భువనగిరి పట్టణ బజరంగ్దళ్ కన్వీనర్ నెమిలి నవీన్, కో కన్వీనర్ అక్షయ్ పాల్గొన్నారు.







## ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం

### - ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ చెన్న శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** వరంగల్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో సేవలందిస్తున్న ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్(ఏపీజీవీబీ)కు సంబంధించి తెలంగాణలోని బ్రాంచులన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు(టీజీబీ)లో విలీనం కానున్నాయి. జనవరి 1నుంచి తెలం గాణలోని ఏపీజీవీబీ బ్రాంచులన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు పేరుతోనే సేవలందించనున్నాయి. ఇందుకోసం ఏపీజీవీబీ బ్యాంకు బోర్డులను తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్చబోతున్నారు.




ఈ మార్పుల నేపథ్యంలో ఈ నెల 28 నుంచి 31వరకు తెలంగాణలో ఏపీజీవీబీ సేవలు నిలిచిపోనున్నాయి. ఏటీఎంలు, ఆన్‌లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించనున్నాయి. జనవరి 1నుంచి బ్యాంకు పాస్ పుస్తకాలు, వోచర్లు, డీడీలు, చెక్కు పుస్తకాలను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పేరుతోనే జారీ చేయనున్నాము. ఇప్పటివరకు కొన్ని జిల్లాలకే పరిమితమైన ఈ బ్యాంకు బ్రాంచులను తెలంగాణ రాష్ట్రమంతా విస్తరింప చేస్తున్నామని తెలిపారు.

## సర్విల్ గురుకుల్ పాఠశాల

# ప్రిన్సిపల్ సస్పెండ్


### - ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న శివరాత్రి శామ్యూల్ కు బుధవారం రోజు రాగి జావ కాళ్ల మీద పడిన విషయంలో సర్వేల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లోపం ఉండడం వలన వెంకటేశమ్ ను సస్పెండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ ఇక్కుర్తి ఆధ్వర్యంలో

# ఆర్థిక సహకారం

**యాదగిరిగుట్ట వార్త వేదిక డిసెంబర్ 19:** గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన ఓరుగంటి నాగమణి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5000 రూపాయలు మరియు 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చిరబోయిన మల్కయ్య, నాయకులు దడిగె



పరుషరాములు, కందుల చిరంజీవి, సిహెచ్ నరసింహులు బోడ రాంనర్సయ్య, బోడ సాయి మల్లయ్య, ఆనందం, యేసయ్య ఓ ఉపేందర్, సారయ్య, సిహెచ్ కొమురయ్య, దడిగ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై కేసు నమోదు

# హేయమైన చర్య

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది.బిఆర్ఎస్ నేతల పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి.మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ కచ్చిగాళ్ల మధు ఆవేదన వ్యక్తం చేశారు.



## డాక్టర్ చారకొండ వెంకటేష్‌ని

# కలసిన గడ్డం యాదగిరి

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంటేష్ నీ మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ నాయకులు కలిశారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ఎన్నికైన డాక్టర్ చారకొండ వెంకటేష్ ని జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం డాక్టర్ చారకొండ వెంకటేష్ ను శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కైసర్,ఎర్ర లక్ష్మయ్య,గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి పాల్గొన్నారు.






## అమిత్ షా జాతికి క్షమాపణ చెప్పాలి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19, (వార్త వేదిక సూర్య):
కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అహంకారపూరితంగా మత పిచ్చితో మాట్లాడారని జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు . గురువారం భూదాన్ పోచంపల్లిలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు . అంబేద్కర్ అనడం కొందరికి ఫ్యాషన్ గా మారిందని ఆ సమయాన్ని దేవుడు నామం జపిస్తే వారికి స్వర్గ ప్రాప్తిస్తుందని అనడం పూర్తిగా రాజ్యాంగానికి వ్యతిరేకమని అన్నారు . అంబేద్కర్ను అవమానకరంగా కించపరిచి మాట్లాడిన అమిత్షాను పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## అబ్బాస్ ఫౌండేషన్ సహకారంతో మండల స్థాయి వాలీబాల్, గ్రామ స్థాయి కబడ్డీ పోటీలు

గుండాల, డిసెంబర్ 19, (వార్త వేదిక సూర్య):
గురువారం ఈ సందర్భంగా యువ నాయకుడు యమగాని బాలు గౌడ్ మాట్లాడుతూ క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం. ఇప్పటికే బారి ఏర్పాట్లు చేసిన అబ్బాస్ పౌండేషన్ టీం సభ్యులు. నూతన సంవత్సర,సంక్రాంతి పండుగ సందర్భంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిది పోటీలు మన తెలుగువారి సాంప్రదాయమని మరియు వాటిని కొనసాగించుట మన బాధ్యత అని తెలియజేశారు స్కూల్ ఆధ్వర్యంలో క్రీడల టోర్నమెంట్ లో పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల క్రీడాకారులకు మానసిక ఒత్తులు దూరమవుతాయని,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న అబ్బాస్ పౌండేషన్ వారిని,కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అబ్బాస్ పౌండషన్ మబ్బు మహేష్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలి

రామన్నపేట, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):
దాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి దాన్యం కొనుగోలు చేసి 25రోజులు గడుస్తున్నా ఇప్పటికి జిల్లా వ్యాప్తంగా 30 శాతం మంది రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని, వెంటనే బాంకుల్లో జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఐకెపి, పి.ఏ.సి.ఎస్, నాబార్డ్ దాన్యం కొనుగోలు




కేంద్రాల్లో బిల్లులు కొట్టి ఓటీపీ పూర్తిచేసి 25రోజులు గడుస్తన్నా ఇప్పటికీ రైతులకు దాన్యం డబ్బులు ఖాతాల్లో పడకపోవటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, మునికుంట్ల లెనిన్,గంటెపాక శివకుమార్, ఎర్ర రవీందర్, దోమలపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## తాటి,ఈత వనాలను పెంచుకుందాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.

**జై గౌడ్ ఉద్యమ నాయకులు**
**రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దంతురి శ్రీనివాస్ గౌడ్.**

గుండాల, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):
గురువారం ప్రతి ఒక్కరు బాధ్యతగా తాటి ఈత వనాలను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకుందామని.జై గౌడ్ ఉద్యమ నాయకులు దంతురి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో తాటి



వనంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో గీత కార్మికులు కీలకపాత్ర పోషించారని ఎక్కే వాడిదే చెట్టు అనే నినాదంతో ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆనాడు మహానేత మహనీయుడు కామ్రేడ్ ధర్మబిక్షం గౌడ్ అధ్యక్షతన మొట్టమొదటి సభను నిర్వహించి చేతి కుల వృత్తుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసి శ్రామిక కర్షక ధర్మదీక్షలు ఉద్యమాలు నిర్వహించాడాని. మద్యపాన చట్టాన్ని వ్యతిరేకించి పార్లమెంటులో గర్జించి గొంతు వినిపించాలన్నారు.

ఆ మహానేత ఆశయాలతో ఈ కార్యక్రమంలో జై గౌడ్ జాతీయ ఉద్యమ నాయకులు సంఘ నాయకులు గూడ ఉపేందర్ గౌడ్,యాదాద్రి జిల్లా జై గౌడ్ ఉద్యమ నాయకులు బత్తిని మహేష్ గౌడ్, సామేలు,మహేష్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# హెూమ్ మంత్రి అమిత్ షాను తక్షణమే భర్తరఫ్ చేయాలి

### అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ నిరసన తెలిపి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఎస్పీ

యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):
పార్లమెంటులో అంబేద్కర్ను అవమాన పరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ డిమాండ్ చేశారు.గురువారం యాదాద్రి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ పై అమిత్ షా వాడిన అవమానకరం భాష కు నిరసనగా గురువారం బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి తీవ్ర నిరాశన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మాట్లాడుతూ చాయ్ అమ్మే వ్యక్తిని ప్రధానమంత్రిగా చేసిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం పుణ్యమే అనేది గుర్తించాలని అన్నారు. అంబేద్కర్ని అవమాన పర్చడం అంటే దేశంలోని నూట నలభై కోట్ల మంది ప్రజలను అవమానపరచడమే అన్నారు. బాబా సాహెబ్ రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర పన్నుతున్నదని అది పార్లమెంటు సాక్షిగా బయటపడిందన్నారు.
బాబా సాహెబ్ జోలికి వస్తే కబర్దార్ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. యాదాద్రి జిల్లా ఇన్చార్జి గనమల లింగస్వామి మాట్లాడుతూ వెంటనే దేశ ప్రజలకు అమిత్ శా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి తప్పుకోవాలన్నారు

ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వీరస్వామి, జిల్లా కోశాధికారి సర్ల బిక్షపతి, భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జి గుండు




కృష్ణ గౌడ్, ఆలేరు అసెంబ్లీ ఇన్చార్జ్ మొరుగడి శ్రీశైలం గౌడ్, భువనగిరి అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్, భువనగిరి అసెంబ్లీ BVF కన్వీనర్ సిలువేరు మహేందర్,బీబీనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి నర్సింగరావు, మోటకొండూరు మండల అధ్యక్షులు బోట్ల నరేష్,భువనగిరి టౌన్ ఇంచార్జ్ వెంకటేష్ యాదవ్, బోనగిరి టౌన్ అధ్యక్షుడు బర్రె నాగేష్, వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి చేగురి అజయ్, బొమ్మలరామారం మండల నాయకులు బూరుగుపల్లి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు ఆడెపు ఉపేందర్,నరేష్, చాట్ల శివ, గోపి క్రాంతి, సిలువేరు వినయ్, బుగ్గ ఏలేష్, రామ్ చరణ్,సాయి,తదితరులు పాల్గొన్నారు,




## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):
పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిచే విధంగా బిజెపి నాయకుడు కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపుమేరకు ఈరోజు భువనగిరి పట్టణంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జరిగింది.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , అమిత్ షాను కేంద్రం మంత్రివర్గం నుంచి తొలగించాలని అంబేద్కర్ గురించి చులకనగా మాట్లాడినందుకు దేశ .. ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఎన్ఎస్ఈ నాయకులు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణంలో రియాజ్ నిర్వహించారు.

ఎన్ఎస్‌యుఐ నేషనల్ డెలిగేట్ ఎడమ పవన్ నాయ



కత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షులు నోముల తరుణ్. పల్లె పాటి నితిన్, నివస్, పులుగం ఆర్య , దుర్గాప్రసాద్. సాయి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటిలను అమలు చేయాలి

**సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్.**

**సంవత్సర కాలంలో ప్రజలకు చేసింది శూన్యం**

**రాబోయేది ప్రజా పోరాటాల కాలం**

అడ్డగూడూర్, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):
అడ్డగుడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఎం సమావేశంలో సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా కూడా ఆర్భాటాలు తప్ప ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరూ గ్యారెంటీలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయన టువంటి పరిస్థితి రాష్ట్రంలో కనపడతా ఉంది ఏదైతే మహిళలకు ఇస్తా అన్న 2500 ఇప్పటివరకు వాటి మీద మాట్లాడినటువంటి పరిస్థితి కూడా కనపడలేదు అలాగే కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం అన్న మాట ఊసలేకుండా పోయిందన్నటి అంశం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అదేవిధంగా రాష్ట్రంలో రాష్ట్ర



ముఖ్యమంత్రి పరిపాలనను ఒక నియంత లాగా పాలిస్తున్న టువంటి పరిస్థితి రాష్ట్రంలో కనబడుతోంది.

ఎన్నికల సమయంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం అని ప్రగల్బాలు పలికి ఇప్పుడు జనాలను గాలికి వదిలేస్తున్నటువంటి పరిస్థితి కనపడతా ఉంది తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఖరి మార్చుకోకపోతే మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టే రోజులు ముందున్నాయి అనే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియజేస్తా ఉన్నాం.
ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాంచారిపేటలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో కార్యక్రమం**

మోటకొండూరు, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలం కాటేపల్లి గోపాల మిత్ర సెంటర్ నాంఛారిపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో "ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం " నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేయడం జరిగింది. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది.దూడలకు నట్టల నివారణ మందులు, కాల్షియం టానిక్‌లు ఇవ్వడం జరిగింది. రైతులకు కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించడం జరిగింది.. అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది.

పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఏ ఎస్ డాక్టర్ శ్రీకాంత్ , సూపర్వైజర్ భానుచందర్,పశు వైద్య సిబ్బంది,ఎ ఎస్ ఏ శ్రీశైలం,మాజీ సర్పంచ్ ఫైళ్ల వినోద



సుధాకర్ రెడ్డి,మదర్ డైరీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, ఫైళ్ల ప్రసన్నారెడ్డి, గోపాల మిత్రులు వెంకటేశ్, అనిల్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై అసెంబ్లీలో ప్రకటన చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి**

రామన్నపేట, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):
రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రామన్నపేటలో ఏర్పాటు చేయబోయే ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి అనుమతులు ఇవ్వడం లేదని ఇక్కడ ఏర్పాటు చేయబోము అని స్పష్టమైన ప్రకటన చేయాలని అలాగే అందులో ఉన్న ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,ఎస్కే చాంద్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, ల వవణం రాము, ఆవుల శ్రీధర్, ఎడ్ల రామచంద్రారెడ్డి, ఎండి మోసబ్ ,చిన్న పాక రమేష్ ,నల్ల సైదులు, చెరుకు ఉపేందర్ ,శివరాత్రి కుమార్, బాసాని రాజు ,బద్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పదవికి రాజీనామా చేయాలి

రామన్నపేట, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):
పార్లమెంటు సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమాన పరిచినందుకు నిరసనగా మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ బద్ద పదవిలో ఉండి అంబేద్కర్ నే అవమానపరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా



పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సీనియర్ నాయకులు సల్వాద్రి రవీందర్, నీలం నరేందర్, సల్వాద్రి నరసింహ, చిరంజీవి, ప్రణయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

**- చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19, (వార్త వేదిక సూర్య)
ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో సాంకేతికంగా ఇబ్బందులు కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుని అప్లోడ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పద్మా నగర్ కాలనీలో సర్వే చేపడుతున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలము ఉండి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి, మున్సిపల్ సూపర్వైజర్ ఆదిత్య , వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## అర్ధరాత్రి హౌజ్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్న

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ**


**జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్**

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19(వార్తా వేదిక సూర్య): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా బుదవారం అర్ధరాత్రి చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్ ని ముందస్తు అరెస్ట్ చేసి నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరావు**

దేవరకొండ డిసెంబర్ 19 న్యూస్ (వార్తా వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్రస్థాయి సైన్స్ చెకుముకి పోటీల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి చెందిన విద్యార్థులు నందిని, శివాని, సోని లు రాష్ట్ర స్థాయిలో తృతీయ




స్థానంలో నిలవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మెడల్స్ ప్రశంస పత్రాలతో సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మణవెల్లంల, పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి కాలువకు నిధులను కేటాయించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**- ఎమ్మెల్యే వేముల వీరేశం**

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19(వార్తా వేదిక సూర్య):
బ్రహ్మణవెల్లంల, పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి కాలువకు నిధులను కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి నకిరేకల్



ఎమ్మెల్యే వేముల వీరేశం ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## నల్గొండలో మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19(వార్తా వేదిక సూర్య): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను, గురువారం నల్గొండ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా కో–చైర్మన్ తెల్లమల్ల యాదగిరి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపాలని చూస్తే, అలాగే వర్గీకరణ చేయాలనే ప్రయత్నం మానుకోకపోతే వచ్చే ఎన్నికల్లో మాలలు తమ సత్తా చాటి, గతంలో చంద్రబాబు బాబు నాయుడుకు పట్టిన గతే రేవంత్ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నల్గొండ జిల్లా మాల మహానాడు కో–చైర్మన్ బోగరి విజయ్ మాలమహానాడు నాయకులు కూన యాదయ్య, గండమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష

**సకల జనులకు మార్గదర్శి అంబేద్కర్**

**అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి.**

**దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**అంబేద్కర్ వాదం శాస్త్రీయమైనది**

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున**

నల్లగొండ టౌన్, డిసెంబర్ 19(వార్తా వేదిక సూర్య):
ఈ దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్‌ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. అసమానతలను, అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్‌ని సర్వోన్నతమైనటువంటి మేధా




విధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలి.

**అమిత్ షా ఆలోచనలు అనాగరికమైనవి :**

**విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు**

తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్క, స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం,సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు. అంబేద్కర్ ప్రచురుణలను పదేళ్లుగా ముద్రించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యమే అంబేద్కర్ పట్ల వాళ్లకు ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు.

అంబేద్కర్ భావజాలాన్ని అంబేద్కర్ ఆలోచనలను విస్తరింప చేయాలనే చిత్తశుద్ధి ఈ పాలకులకు ఉంటే ఏ మేరకు అంబేద్కర్ పేరు పైన పథకాలను తీసుకొచ్చారో, ఎన్నిసార్లు అంబేద్కర్ గురించి పార్లమెంట్ లో ప్రస్తావించారో ఈ దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కనుమరుగు చేయడంలో భాగంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా పౌర సమాజం భావిస్తుందన్నారు. తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా,బొల్లు రవీందర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మినారాయణ,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య,డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ వ్యకాస జిల్లా నాయకులు మన్నెం బిక్షం నాయకులు పరిపూర్ణ చారీ అద్దంకి రవీందర్ జిల్లా అంజయ్య అవుట రవీందర్,శంకర్ శివ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మేధావులు మౌనం వహిస్తే.. అజ్ఞానులు పరిపాలకులవుతారు

**న్యాయవాది, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి**

నల్లగొండ టౌన్, (వార్తా వేదిక సూర్య):
బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అమిత్ షా వ్యాఖ్యలను, న్యాయవాది, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సాక్షాత్తు రాజ్య సభలో, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారని. 13 వ తేది నుండి లోకసభ, రాజ్యసభలలో భారత రాజ్యాంగం గురించి విస్తృత చర్చ జరుగుతున్నది. అధికార, ప్రతిపక్ష సభ్యులు చర్చలలో పాల్గొన్నారని. లోకసభ లో జరిగిన చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బిజెపి, సంఘ్ పరివార్ భారత రాజ్యాంగం కంటే కూడా మను స్మృతి ని ఆరాధిస్తారని ఆరోపించారని, రాజ్యసభలో కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే సైతము రాజ్యాంగము, మనస్మృతి ప్రతులను ప్రదర్శిస్తూ ఉపన్యసించారు. లోకసభలో జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ..
ఇస్ దేశ్ కా సురక్షా కవచ్ సంవిధాన్ హై.
భారత్ కా సంవిధాన్ – సంఘ్ కా విధాన్ నహి అని బిజెపికి చురకలు అంటించారు..!!
రాజ్యాంగము, అంబేద్కర్ పట్ల ఏమాత్రం గౌరవం లేని బిజెపి పార్టీ, మరొకసారి పార్లమెంట్ సాక్షిగా తమ అక్కసు ను, అసహనాన్ని ప్రదర్శించింది. బిజెపి పార్టీ భావజాలం కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యల ద్వారా దేశానికి తేటతెల్లమయింది. భారతదేశానికి పవిత్ర గ్రంథం అయినటువంటి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తూ చులకనగా ,హాస్యాస్పదంగా మాట్లాడిన అమిత్ షా అహంకారాన్ని తీవ్రంగా వ్యతిరేకిద్దాము అన్నారు.

అంబేద్కర్ పేరు తలచుకునే బదులు, ఈశ్వర నామాన్ని స్మరించుకుంటే ఏడు జన్మల పుణ్యం కలుగుతుందని, తీవ్ర అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడని, రాజ్యాంగం పైన చర్చ జరుగుతున్న సమయంలో, అంబేద్కర్ పట్ల అమిత్ షా ఈ విధంగా వ్యాఖ్యానించడం తీవ్ర ఆక్షేపనీయము.

నర నరాన మనువాదం ప్రవహించే బిజెపి, సంఘ్ పరివారం రాజ్యాంగం, జాతీయ జెండా ల పట్ల చాలా సంవత్సరాలు కనీస గౌరవం వ్యక్తం చేయలేదు. ఓట్ల కోసం, అధికారం కోసం తప్పనిసరి పరిస్థితులలో కొంగ జపం చేస్తున్నారు.

లోకసభ ఎన్నికలకు ముందు 400 సీట్లు బిజెపి పార్టీకి లభిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటించారు..!!



సమయం దొరికినప్పుడల్లా రాజ్యాంగం పట్ల తమ చులకన భావాన్ని వ్యక్తం చేస్తూనే ఉంటారు అన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రి పదవి పొందిన అమిత్ షా, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ప్రతి భార తీయ పౌరుడు తీవ్రంగా ఖండించాలి అన్నారు.

# అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్**

దేవరకొండ డిసెంబర్ 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):
పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలి. రాజ్యాంగాన్ని ,150 కోట్ల ప్రజల హక్కులను అవమానించిన కేంద్ర హెూం మంత్రి ప్రపంచ దేశాలు గౌరవించినటువంటి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా రాజ్యాంగం ద్వారా మత స్వేచ్ఛ కల్పించబడినటువంటి రాజ్యాంగ నిర్మాతను అవమానించిన కేంద్ర హెూంమంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పార్లమెంటులో చోటు దక్కించుకొని సోయి మరిచిన అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై, రాజ్యాంగంపై బిజెపి కేంద్ర ప్రభుత్వంకి ఎంత గౌరవం ఉందో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాటలతో బట్టబయల బుధవారం పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గురువారం నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ ఉపాధ్యక్షులు యేకుల సురేష్ మాట్లాడారు.

ప్రస్తుతం జరిగినటువంటి పార్లమెంట్ సమావేశాల్లో బుధవారం రాజ్యాంగంలో కల్పించిన హక్కులు ప్రజలకు ఎంతమేరకు అందుతూన్నాయి రాజ్యాంగం పై ప్రతిపక్షాలు చర్చకు పట్టు పట్టగా దేశ హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని హేళన చేసే విధంగా మాట్లాడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని, దేశ రాజ్యాంగంని, దేశంలోని ప్రజలను అవమానపరిచాడు కావున దీనిపై పార్లమెంటరీ కమిటీ, స్పీకర్ తక్షణం స్పందించి అమిత్ షా



యొక్క పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసినటువంటి సేవలు దేశానికి మరువలేనటువంటి భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ఎన్నో హక్కులను అందించాడని అదేవిధంగా దేశంలోనే అన్ని కులాలకు అన్ని మతాలకు అన్ని వర్గాలకు లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలతో కూడిన హక్కులను దేశంలోని 150 కోట్ల ప్రజలకు కల్పించిన మహెూన్నతమైనట ువంటి వ్యక్తి అని కొనియాడారు ఇట్టి విషయాన్ని ప్రపంచమంతా గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఎంతగానో గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పుకున్నాయి మరియు అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచ నాలెడ్జ్ డే గా ప్రకటించుకున్నాయి.

ఇలాంటి వ్యక్తిపై పార్లమెంటులో ఆ విధంగా మాట్లాడడం సరైంది కాదన్నారు దేశంలో మత స్వేచ్ఛ ద్వారా గుళ్ళకు మసీదులకు చర్చిలకు రాజ్యాంగబద్ధంగా నేడు వాటిని కాపాడుతున్నది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించినటువంటి రాజ్యాంగం ద్వారానే చట్టసభల్లో ప్రవేశించి కేంద్ర హెూం మంత్రి స్థానంలో అమిత్ షా కి అక్కడ నిలబడే అవకాశాన్ని కల్పించింది కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులగురుంచి తెలవకుండా చట్టసభల్లోకి ప్రవేశించి రాజ్యాంగ నిర్మాతను ఈ విధంగా తక్కువ చేసి మాట్లాడడం తగదన్నారు గొప్ప మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించి రాజ్యాంగాన్ని తొలగించే కుట్ర చేస్తున్నందుకు దేశ హెూం మంత్రి అమిత్ షా మాటలే కారణంగా కనబడుతున్నాయి లేని పక్షంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించి అమిత్ షా తో క్షమాపణలు చెప్పించి వెంటనే తన పదవిని తొలగించే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా కొద్దిరోజుల్లో పార్లమెంట్ కమిటీ అమీషా పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన ఆరోపణలపై స్పందించి తన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు

# అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను అడ్డుకున్న పోలీసులు

దేవరకొండ డిసెంబర్ 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గంలోని అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు దేవరకొండ నియోజకవర్గ మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షులు యేకుల అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు కమిటీ ఛలో అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు కొండమల్లేపల్లి మండలం నుంచి బయలుదేరిన మాల మహానాడు ముఖ్య నాయకులు కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు అన్నిమల్ల సురేష్ దేవరకొండ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు యేకుల అంబేద్కర్ కొండమల్లేపల్లి మండల ఉపాధ్యక్షులు జాగటి శ్రీను చేపూరి రాజేష్ నాగటి యాదయ్య, మేడిపల్లి శేఖర్, యేకుల సురేష్, జాగటి జనార్ధన్,అన్నిమల యాదయ్యలను కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం ఉదయం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

అనంతరం మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ




దేశంలో సుప్రీంకోర్టు చెప్పిన విధంగా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వర్గీకరణ అనుకూలమైనటువంటి ప్రకటనలు చేయడం సమంజసం కాదన్నారు రాజ్యాంగం విలువలను కాపాడే విధంగా వర్గీకరణ పై అసెంబ్లీలో చర్చ జరగాలని నేడు మేము ఈ యొక్క అసెంబ్లీ ముట్టడికి బయలుదేరామని తెలిపారు ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాపాడేటటువంటి దిశలో పని చేయాలే కానీ భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ వర్గీకరణకు మద్దతు తెలపడం సమంజసం కాదన్నారు వర్గీకరణ పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనదని గతంలో కూడా సుప్రీంకోర్టు తెలిపిందని మళ్లీ దానిని దొడ్డిదారిలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెడుతూ బడుగు బలహీన వర్గాలను అణచివేసే కుట్ర చేస్తూ రిజర్వేషన్లు పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు దాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వర్గీకరణకు మద్దతు తెలుపకూడదని వారు అన్నారు లేనిపక్షంలో ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా ముందు ముందు ఎన్నో ఉద్యమాలు చేసి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని వారు అన్నారు.



## జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌కి తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

**చౌటుప్పల్, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల అయ్యప్ప స్వామి దేవాలయానికి గురువారం విచ్చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా ఆలయానికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు

అయ్యప్ప దేవాలయ గురు స్వాములు ఆయనను ఘనంగా శాలువులతో సత్కరించారు. ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురు స్వామి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీసీల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆయనకు సముచిత స్థానం కల్పించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి శంకర్ గురు స్వామి మరియు గురు స్వాములు చింతల సాయిలు అంతటి రాము గౌడ్ పెద్దగోని రమేష్ గౌడ్ సుక్క సుదర్శన్ కందుల వెంకటేశం గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అప్పోజిగూడ గ్రామాన్ని చేర్చాలి

### గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విన్నపం.

**మొయినాబాద్ డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నూతన మున్సిపాలిటీలో భాగంగా మొయినా బాద్ మండలం కొత్త మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రతిపాదనను కృషి చేస్తుండడంతో అందులో అప్పోజి గూడ గ్రామాన్ని చేర్చాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు సమస్యలు



విన్నవిస్తూ. మున్సిపాలిటీలో అప్పోజిగూడ గ్రామాన్ని చేర్చాలి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు విన్నపం అపోజిగూడ గ్రామం గతంలో చిలుకూరు గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేది గత ఐదు సంవత్సరాల క్రితం నూతన గ్రామపంచాయతీ ఏర్పడింది అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అప్పొజీగూడ గ్రామాన్ని నూతన మున్సిపాలిటీలో చేర్చిస్తే అభివృద్ధికి నోచుకుంటుందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ డైనమిక్ లీడర్ శ్రీరామ్ గోరికంటి రాజు సురేష్ గౌడ్ రాంరెడ్డి గొల్లగూడెం రాజు ప్రవీణ్ రెడ్డి కృష్ణ వీరేశం జగపతి కుమారి నరసింహ పద్మ రావు కుమార్ యాదయ్య పాండు రాజు గోపాల్ మల్లేష్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు

## కొత్తపేట్ డివిజన్ పలు కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్

**ఎల్ బి నగర్, 19డిసెంబర్,(వార్తా వేదిక సూర్య):**
గురువారం ఉదయం కొత్తపేట డివిజన్ నాగేశ్వర్ నగర్, ఎస్ ఆర్ ఎల్ కాలనీ, తెలంగాణ పార్కుల్లో పర్యటించిన నాయికోటి పవన్ కుమార్ అనంతరం కాలనీలో ఉన్నటువంటి సమస్యలను పరిశీలిచారు కాలనీలో గాయత్రి పురం నుంచి నాగేశ్వర్ నగర్ శ్రీ రామలింగేశ్వర కాలనీ మీదుగా మూసినదికి వెళ్తున్నటువంటి బాక్స్ డ్రైనేజ్ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో డి ఈ నవీన్ కుమార్, ఏఈ మాతృ నాయక్ పిలిచి వెంటనే నిలిపివేయాలని వెయ్యాలంటున్నటువంటి బాక్స్ డ్రైనేజీ పనులను



మరియు పూర్తయినచోట నూతన సిసి ఏర్పాటు చేసేలా చూడాలని ఏ ఈ కోరారు మరియు తెలంగాణ పార్కులో పరిసర ప్రాంతానికి పరిపాలించడం జరిగింది. పార్కు అభివృద్ధి కొరకై అధికారులతో సంప్రదిస్తామని పార్కు అభివృద్ధి కూడా త్వరలో పూర్తయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. పార్కులో శుభ్రంగా ఉండేలా చూడాలని మరియు కాలనీలలో కూడా సమయం ప్రకారం ఓడ్చే విధంగా చర్యలు తీసుకోవాలి డి ఈ చందన కు తెలియజేశారు.

కాలనీలలో ఉన్నటువంటి డ్రైనేజీ, వీధి దీపాలు లాంటి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు అధికారులు బుచ్చయ్య, సానిటైజేషన్ సూపర్వైజర్ ప్రేమ్,భరత్ కాలనీ వాసులు సుధాకర్, విజయభాస్కర్, జంగయ్య, లక్ష్మీరాజు, రవి,రాకేష్ యాదవ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.







## డిఆర్‌డిఓ కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

### సమావేశం ఏర్పాటు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):**
జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరెట్ డిఆర్‌డిఓ కార్యాలయంలో గురువారం అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జగిత్యాల నియోజకవర్గం మంజూరైన ఈజీఎస్ నిదుల పనుల పురోగతి పై చర్చించారు. జగిత్యాల నియోజకవర్గంలో శిధిలావస్థలో ఉన్న వెటర్నరీ ఆసు పత్రి పునః నిర్మాణంపై చర్చించారు. జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్లు, వంట గది,ప్రహరి గోడ నిర్మాణం మౌలిక సదుపాయాలపై చర్చించారు.

గ్రామ పంచా యతీ నూతన భవనాలు పురోగతిపై చర్చించారు. జగిత్యాల నియోజకవర్గం మంజూరైన నిదులు, కేటాయింపుపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రఘువరన్,జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, ఏపీ డి మదన్ మోహన్,డి ఈ ఓ రాము నాయక్, పి అర్ డి ఈ మిలింద్, ఏయి లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీల్లో క్రీడాకారులకు వసతులు కరువు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా క్రీడల అధికారులు

**నల్లగొండ టౌన్ డిసెంబర్ 19 (వార్తా వేదిక సూర్య):**
బీపల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు విజేతలు కావాలన్న ఉద్దేశంతో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సీఎం కప్ క్రీడా పోటీలను పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేశారు, ఈ క్రీడా పోటీలను ఆర్డీవో ప్రారంభించారు, క్రీడల్లో పాల్గొనేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

వచ్చిన క్రీడాకారులకు సరైన వసతులు కల్పించకపోవడంతో క్రీడాకారులు అనేక అవస్థలు పడ్డారు, క్రీడలు నిర్వహించే భవనంలో విద్యుత్ సౌకర్యం లేక లైట్లు వెలగకుపోవడంతో చీకటిలోనే క్రీడ పోటీలను ప్రారంభించారు, క్రీడా ప్రాంగణ మంతా చీకటిమయంతో ఉండడంతో క్రీడాకారులు అనేక ఇబ్బందులు పడ్డారు.



కనీసం క్రీడాకారులకు టాయిలెట్ మంచినీటి సౌకర్యం కల్పించకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు, అదేవిధంగా క్రీడ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా లేకపోవ డంతో పాటు క్రీడాకారులు వెంట తెచ్చుకున్న లగేజ్ బ్యాగులను కూడా భద్రపరచుకునే సౌకర్యం కూడా లేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా క్రీడాల అధికారులు క్రీడాకారులకు కనీస వసతులు కల్పించక పోవడం గమనార్హం, ఏదో తూతు మంత్రంగా క్రీడలు ప్రారం భించారు తప్ప క్రీడాకారులకు కావలసిన వసతులు కల్పించ డంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని క్రీడాకారుల తల్లిదండ్రులు కోచులు వెల్లడించారు.

ఈ క్రీడా పోటీలను ఆర్డీవో ప్రారంభించడం జరిగిందని ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు వసతులు ఏ విధంగా ఏర్పాటు చేశారో పర్యవేక్షణ చేయలేదని వారు పేర్కొంటున్నారు జిల్లా క్రీడల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఫోటోలకు ఫోజులిస్తూ హంగామా చేయడం తప్ప క్రీడాకారులకు కావాల్సిన వసతులు కల్పించడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి క్రీడల పట్ల నిర్లక్ష్య వహిస్తున్న బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.





## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో మాల మహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేఖల సైదులు అరెస్ట్

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 19(వార్తా వేదిక సూర్య):**
ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఆగస్టు 1వ తారీఖున రాష్ట్రాలకు అప్పజెప్పడం జరిగింది సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు రాజ్యాంగ విరుద్ధమని పునరా ఆలోచన చేయాలని మాల మహానాడు సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రేఖల సైదులు అన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని చెప్పిన కొద్దిసేపటికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి మేము వర్గీకరణకు కట్టుబడి ఉన్నాము అని చెప్పడం మాలలకు అన్యాయం చేసినట్లేనని, ఇవాళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము అధికారంలో ఉన్నదంటే కేవలం మాలలు ఓట్లు వేసి గెలిపించుకోవడం వల్లనేననీ ఆ విషయాన్ని పక్కన పెట్టి ఎమ్మార్పీఎస్ మీటింగ్ కు వెళ్లి మేము వర్గీకరణ చేస్తాము అని చెప్పడం వలనే గురువారం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడి చేయడం జరిగినదని అన్నారు. అసెంబ్లీ ముట్టడిలో భాగంగా అసెంబ్లీ ముందు అరెస్టు చేసి పోలీస్ వ్యాన్ లో గోషమాల్ పక్కన పి ఎస్ షాహినాయత్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఏర్పడింది అంటే అది కేవలం మాలల త్యాగాల ఫలితమే అని ఇప్పటికైనా వర్గీకరణ చేస్తానన్న మాటను వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నాము అన్నారు. అరెస్టు అయిన వారిలో చిక్కుడు భాస్కర్, గుండాల కుమార్,బాలరాజు తదితరులు ఉన్నారు.

## ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

**దేవరకొండ డిసెంబర్ 19 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం లోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లిలో గురువారం రోజున అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల23 నుండి 25వ సిద్ధిపేట లో జరగబోయే ఏబీవీపీ రాష్ట్ర మహాసభల పోస్టర్ కొండమల్లేపల్లి లో పోస్టర్ ను గురువారం విడుదల చేసారు.

ఈ సందర్భంగా ఏబీవీపీ నలగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, చేపూరి కార్తీక్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అన్నారు.

వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్ని ర్మాణం సాధ్యం అనే ఉద్ధేశ్యంతో పనిచేస్తూ వివేకానందుని స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయ సాధనలో విద్యార్థులను జాతీయ వాదులుగా చేస్తున్న విద్యార్థి సంఘం అన్నారు. అన్ని రంగాల విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం పని చేస్తూనే, ఎన్నో విద్యార్థి నిర్మాణాత్మక కార్యక్రమాలను నిత్యం చేస్తూనే, సామాజిక




ఉద్యమాలను కూడా నిర్వహిస్తుంది ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది ఏబీవీపీ యొక్క 43వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సిద్ధిపేటలో డిసెంబర్ 23,24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది.

ఈ రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో నెలకొని ఉన్న విద్యారంగ, రాష్ట్ర, నిరుద్యోగ సమస్యలపై చర్చించడం జరుగు తుంది అని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం అయ్యేటందుకు మహా సభ తోడ్పడుతుందని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ వల్ల క్వశ్చన్ అవర్ అర్ధమే మారిపోయింది

### మంత్రులే ప్రశ్నలు అడిగి ప్రశ్నోత్తరాల అర్థాన్ని మార్చుతున్నారు

### కొత్త సంస్కృతిని తీసుకరావొద్దు : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 19 (వార్త వేదిక సూర్య):**
కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. దీనిపట్ల హరీశ్‌రావు



అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం ఏంటని, ఒక మంత్రి మరో మంత్రిని ప్రశ్నించడం ఏంటన్నారు. కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందన్నారు. అప్పుడు వారు సరిగ్గా చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. అయితే ఏ హోదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయనకు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అతి ఎక్కువ పాలించింది కాంగ్రెస్ పార్టీ. నేడు మూసీ వల్ల నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే నన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను నల్లగొండ జిల్లా, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించేదే బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందే, తాము ఏం చేశామో చర్చ పెట్టాలన్నారు. ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నకు సూటిగా జవాబు వచ్చినట్లయితే పది ప్రశ్నలకు ఆన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు మూడు నాలుగు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని, ఒక్కో ప్రశ్నకు సూటిగా సమాధానం వచ్చేలా చూడాలన్నారు. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే తాము కల్పించుకోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వాటికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు.

## థియేటర్లలోనే ఇండియన్-3

కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ భారతీయుడు. శంకర్ దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే ఇండియన్ కూడా వచ్చిందని తెలిసిందే. ఈ ఏడాది జులై 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది. వాయిదాల మీద వాయిదాలు పడి విడుదలైన సీక్వెల్ నిర్మాతలకు నష్టాలనే మిగిల్చడంతో ఇక మూడో పార్ట్ ఇండియన్ 3ని థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో విడుదల కానుందంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇండియన్ 2 అలాంటి నెగెటివ్ రివ్యూస్ వస్తాయని అస్సలు ఊహించలేదు. సరేనంటూ ముందుకెళ్లాను. నేను నా వర్క్‌ను నమ్ముతా. అదేంటో గేమ్ ఛేంజర్, ఇండియన్ 3 సినిమాలే చెబుతాయి. ఈ రెండు సినిమాలు తప్పకుండా థియేటర్లలో ఎంజాయ్ చేసే విధంగా ఉంటాయని ధీమా వ్యక్తం చేశాడు. అంతేకాదు ఇండియన్ 3 థియేటర్లలో విడుదల కానుందని క్లారిటీ ఇచ్చేశాడు. దీంతో కమల్ హాసన్ అభిమానులు ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు. తాజా టాక్ ప్రకారం గేమ్ ఛేంజర్ విడుదలైన తర్వాత ఇండియన్ 3 ప్రమోషన్స్ కూడా షురూ చేయబోతుందట శంకర్ టీం. అంతేకాదు ట్రైలర్ కూడా త్వరలోనే థియేటర్లలో సందడి చేయబోతుందని ఇన్‌సైడ్ టాక్. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేసేలా ట్రైలర్ ఉండబోతుందట. ఇంకేంటి మరి తక్కువ టైంలోనే శంకర్



అభిమానుల కోసం రెండు సినిమాలు రాబోతున్నాయన్న మాట.



## 'సంక్రాంతికి వస్తున్నాం' లవ్ నెంబర్ మీను రిలీజ్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హెూల్సమ్ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఎక్స్‌టెన్సీవ్ ప్రమోషన్లతో ఇప్పటికే స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసి ఆడియన్స్ దృష్టిని ఆకర్షించింది. ఇందులో వెంకటేష్ ఎక్స్ కాప్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి అతని ఎక్స్ లవర్ గా కనిపించనున్నారు. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు, గ్లోబల్ టాప్ 20 వీడియోల లిస్టు లోకి ఎంటరైయింది. సెకండ్ సింగిల్ 'మీను' ప్రోమో వెంకటేష్ పుట్టినరోజున విడుదలై ఫుల్ కోసం ఉత్సాహాన్ని రేకెత్తించింది, ఈ రోజు ఫుల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇన్‌స్టంట్ గా కనెక్ట్ అయ్యే మరో మెస్మరైజింగ్ నెంబర్ ని భీమ్స్ కంపోజ్ చేశారు. భార్య పాత్ర పోషించిన ఐశ్వర్య రాజేష్ తో తన ప్రేమ కథను వెంకటేష్ వివరిస్తున్నట్లు ఈ పాట చిత్రీకరించారు. పోలీస్ అకాడమీలో ట్రైనర్‌గా పనిచేస్తున్నప్పుడు, అతను తన ట్రైనీ మీనాక్షితో ప్రేమలో పడతాడు. వారు వివిధ ప్రదేశాలను సందర్శిస్తారు, కలిసి కొన్ని మంచి క్షణాలను పంచుకుంటారు. వారి సాన్నిహిత్యం ఉన్నప్పటికీ, అతను ఆమెను ముద్దు పెట్టుకోకుండా తప్పించుకుంటాడు, తన మొదటి ముద్దు తన భార్యతో మాత్రమే అని రివిల్ చేస్తాడు.

## క్రిష్‌తోపాటే నేను బయటకు వచ్చా
### - డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రా

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హరిహరవీరమల్లు. ఈ సినిమాకు మొదట టాలెంటెడ్ డైరెక్టర్ క్రిష్ దర్శకత్వం వహించాడని తెలిసిందే. కాగా ఈ చిత్రానికి పాపులర్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగ్ రైటర్‌గా ఫైనల్ చేశారు మేకర్స్. అయితే పలు కారణాల వల్ల అనూహ్యంగా



క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి బయటకు రాగా.. ఏఎం జ్యోతికృష్ణ డైరెక్టర్‌గా మారాడు. ఈ నేపథ్యంలో క్రిష్‌తోపాటే తాను కూడా ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చానన్నారు పాపులర్ డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా. ఓ ఇంటర్వ్యూలో సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ.. హరిహరవీరమల్లులో క్రిష్ ఉన్నంతవరకు నేను కూడా ఉన్నా. సినిమా నుంచి క్రిష్ బయటకు వచ్చిన తర్వాత ఆయనతోపాటు నేను కూడా వచ్చేశానన్నారు. హరిహరవీరమల్లు చాలా గొప్ప సబ్జెక్ట్ అని.. సినిమా ఎప్పుడెప్పుడు వస్తదా.. అని ఎదురుచూస్తున్నానన్నారు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా రానుంది. పార్ట్ 1ను మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.



## మొగిలయ్య మృతిపై సీఎం రేవంత్ సంతాపం

బలగం సినిమాలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ విలువలను కండ్లకు కట్టినట్టు చూపించిన ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటని సీఎం పేర్కొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డక్కీ) వాయిస్తూ ఆయన సతీమణి కొమురమ్మ పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివన్నారు. తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య సతీమణి కొమురమ్మతోపాటు వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని తెలిసిందే.

## 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పుస్తకావిష్కరణలో దర్శకులు వంశీ

"నేను 'అన్వేషణ' సినిమా తీయడానికి హిచ్‌కాక్ కూడా ఓ ప్రేరణ. ప్రముఖ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు వీసీఆర్ కొన్నప్పుడు అందులో 'సైకో' చూశా. హిచ్‌కాక్ తీసిన




మొత్తం 53 సినిమాలు చూసిన వ్యక్తిని నేను. ఆ విషయం పులగం చిన్నారాయణకు తెలుసు. నా ఆఫీసులో ప్రతి గోడ మీద హిచ్‌కాక్ గుర్తులు ఉన్నాయి. సినిమాకు అవసరమైనవి మూడు... స్క్రిప్ట్, స్క్రిప్ట్, స్క్రిప్ట్ అని చెప్పాడు హిచ్‌కాక్. ఆయన మీద పులగం చిన్నారాయణ, రవి పాడి గొప్ప పుస్తకం తీసుకొచ్చారు. ఇదొక అద్భుతం. రచయితలు ఇద్దరూ నాకు సన్నిహితులు. ఈ పుస్తకం తొలి ప్రతిని చూసి థ్రిల్ అయ్యా" అని సుప్రసిద్ధ దర్శకులు వంశీ చెప్పారు. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ - ఐఆర్ఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. ఇందులో 45 మంది దర్శకులు, ఏడు మంది రచయితలు, పది మంది జర్నలిస్టులు రాసిన మొత్తం 62 వ్యాసాలు ఇందులో ఉన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సుప్రసిద్ధ దర్శకులు వంశీ ఆవిష్కరించి తొలి ప్రతిని దర్శకులు హరీష్ శంకర్‌కు, రెండో ప్రతిని సీనియర్ నటులు నాజర్‌కు అందజేశారు. తొలి ప్రతిని 'సంతోషం' మ్యాగజైన్ అధినేత, నిర్మాత సురేష్ కొండేటి ఐదు వేల రూపాయలు ఇచ్చి తీసుకున్నారు.

## "కిల్లర్" సెకండ్ షెడ్యూల్ పూర్తి

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తుండగా..మరో ఇద్దరు హీరోలుగా విశాల్ రాజ్, గౌతమ్ యాక్ట్ చేస్తున్నారు. ఏయు అండ్ఐ మరియు మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణ మవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా సెకండ్ షెడ్యూల్ పూర్తి చేశారు. రామోజీ ఫిలిం సిటీ, వికారాబాద్ ఫారెస్ట్ ఏరియా, హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ చిత్రీకరణ జరిపారు. సెకండ్ షెడ్యూల్‌లో హీరో పూర్వాజ్, హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మరో ఇద్దరు హీరోలు విశాల్ రాజ్, గౌతమ్ పాల్గొన్నారు.






## కిరణ్ అబ్బవరం "దిల్ రూబా"

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం కొత్త చిత్రానికి "దిల్ రూబా" అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఈ పోస్టర్ లో కిరణ్ అబ్బవరం యూనిక్ స్టైల్, యాటి ట్యూడ్‌తో కనిపిస్తున్నారు. 'హిస్ లవ్, హిస్ యాంగర్..' అనే కొటేషన్ కిరణ్ అబ్బవరం క్యారెక్టర్ ను రిఫ్లెక్ట్ చేస్తోంది. లవ్, రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా "దిల్ రూబా" సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.

## శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ : వంశీ నందిపాటి




వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. రీసెంట్ గా రిలీజైన ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ సక్సెస్ రైడ్ ప్రెస్ మీట్ ని నిర్వహించారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 3 మిలియన్ డిజిటల్ వ్యూస్ ని క్రాస్ చేయడం సినిమాకి బిగ్ ఎచీవ్ మెంట్. ట్రైలర్ కి మంచి రివ్యూస్ వచ్చాయి. ఈ సినిమా అందరినీ ఇంప్రెస్ చేస్తుంది. ఈ సినిమాలో కథే హీరో. కథని నమ్మే ఈ సినిమాతో ముందుకు వెళ్తున్నాను. ఇది సస్పెన్స్ థ్రిల్లర్. సినిమా కంప్లీట్ అయిన తర్వాత పార్ట్ 2 ఎప్పుడనే ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేస్తుంది. స్క్రీన్ ప్లే మైండ్ బ్లోయింగ్ గా వుంటుంది అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**